తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
4 జూలై 2025
పేజీలు : 08
Follow :




జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 కృష్ణగారి బట్టల కొట్టు పక్కన ప్రధాన రహదారిపై అక్రమంగా నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36, కళాంజలి బట్టల షోరూం పక్కన సైట్.. పాత భవనంపై సందీప్ షెట్టి అనే వ్యక్తి అదనపు అక్రమ అంతస్తు

జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్, జూబ్లీహిల్స్ సర్కిల్ - 18, ఏసిపి ఇంజ శ్రీనివాస్

# శ్రీను సార్... సీజింగ్ జోరు!!

## వసూళ్ల దందాకు రింగ్ లీడర్‌గా సర్కిల్ 18 ఏసీపీ!?



జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 54, ప్లాట్ నెంబర్ 1070 పక్కన అక్రమంగా నిర్మిస్తున్న టెన్నిస్ కోర్ట్

## బకాసురుల బరితెగింపునకు అడ్డుకట్ట వేసేదెవరూ...

- అనుమతులకు మించి అంతస్తుల నిర్మాణాల్లో ఆంతర్యమేంటీ..?
- దోచుకున్నోడికి దోచుకున్నంతగా ఖైరతాబాద్ జోనల్ సర్కిల్-18 టౌన్‌ప్లానింగ్
- ఎన్నో ఫిర్యాదులు వెళ్తున్నా పట్టింపులేని ఉన్నతాధికారులు

**ఖైరతాబాద్ , జూలై 03 (జనంసాక్షి) :**

ఏసీపీ శ్రీనివాస్‌పై వస్తున్న సీజింగ్ దందా ఆరోపణల్లో ఇప్పుడిప్పుడే కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన బాధితులు కూడా ఎవరికి చెప్పకోవాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. నోటీసులు ఇవ్వడం, స్పీకింగ్ ఆర్డర్లు, ఆపై షోకాజ్ నోటీసులు.. మొత్తం ఫైల్ రెడీ చేసిన తర్వాత నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్టు తెలిసింది. చివరకు మధ్యవర్తుల ద్వారా సెటిలెమెంట్‌కు తెరలేపి లక్షల్లో అమ్యామ్యాలు పుచ్చుకుంటున్నట్టు కొందరు బాధితుల ద్వారా సమాచారం అందింది. ఇంత పెద్ద బాగోతాలకు ఒడిగడుతున్న సదరు శ్రీను సార్.. ఆపై ఏమీ తెలియనట్టు ఉన్నతాధికారుల వద్ద కొత్త సాకులు చెబుతున్నట్టు సమాచారం. 'పెద్ద పెద్ద రాజకీయ నాయకులు అడ్డొస్తున్నారు.. వివిఐపి ఇలాఖా కావడంతో అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టు వదిలేస్తున్నట్టు' లేనిపోని మాటలతో అధికారులను పక్కదారి పట్టిస్తున్నట్టు తెలిసింది. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడుతూ సదరు నిర్మాణదారులకు ప్రధాన సలహాదారుగా ఉన్నాడంటే ఏస్థాయిలో 'రింగ్' మాస్టర్ రాంగ్‌రూట్ సాగుతుందో తెలుస్తోంది. ఫలితంగా జీహెచ్ఎంసీ ఖజానాకు భారీగా గండిపడుతున్నట్టు, సర్కిల్ 18లో అడ్డగోలు దోపిడీ పర్వాలు కొనసాగుతున్నట్టు చర్చ మొదలైంది. ఎన్నో సందర్భాల్లో ఫిర్యాదులు వెళ్తున్నప్పటికీ.. అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తూ ఏసీపీ శ్రీనివాస్ సీజింగ్ దందా మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు.



మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి జిహెచ్ఎంసి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన షెడ్డు (హైస్ట్ బార్ పక్కన టిడిపి ఆఫీస్ దగ్గర జూబ్లీహిల్స్)

**ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరేనా..?**

సీఎం ఇలాఖా.. అదీ ఏసీబీ కార్యాలయానికి సమీపంలో అక్రమ నిర్మాణాల జాతర వ్యవహారానికి అడ్డూఅదుపూ లేకపోవడం గమనార్హం. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, షేక్‌పేట ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాల నుంచి వచ్చే అవినీతి సొమ్మును ఏసీపీ శ్రీనివాస్ వెనకేసుకుంటున్నట్టు బట్టబయలవుతోంది. ఈ అవినీతి పర్వాలను ఎండగడుతున్న మీడియాను సైతం బెదిరింపులకు గురిచేసే స్థాయిలో ఆయన శైలి ఉండటం పట్ల తోటి ఉద్యోగుల్లోనూ సదరు అధికారి తీరుపై అసహనం వ్యక్తమవుతోంది.

సర్కిల్ 18ను అక్రమ వసూళ్ల అడ్డాగా మార్చేసిన సదరు ఏసీపీ.. తానో సర్కారు ఉద్యోగినన్న సంగతి మరిచి కొంతమంది బయటివారి తప్పడు సలహాలతో మరింతగా దిగజారుగుతున్నట్టు వినిపిస్తోంది. ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చిన వాటిల్లోనూ కొన్నింటిని కూల్చకుండా బేఖాతరు చేస్తూ.. సర్కారు ఖజానాకు కల్లెం వేస్తున్నట్టు ఏసీపీపై విమర్శలూ వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ సర్కిల్ -18 పరిధిలో వందలాది అక్రమ నిర్మాణాలకు ఆయనే బాధ్యుడవుతాడా..? లేక జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ స్పందించి శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తారా అన్నది వేచిచూడాలి మరి..!

ఖైరతాబాద్ జోనల్ జిహెచ్ఎంసి సర్కిల్-18 అంటేనే కాసుల వర్షం కురుస్తున్నట్టుగా ప్రచారం జోరుగా జరుగుతోంది. టౌన్ ప్లానింగ్ వ్యవస్థలోని కొందరు బకాసురుల అడ్డగోలు దోపిడీ దందా సర్కారు శాఖకు మాయనిమచ్చగా మారుతోంది. దోచుకున్నోడికి దోచుకున్నంత.. దాచుకున్నోడికి దాచుకున్నంతగా నడుస్తున్న వ్యవహారాలతో ప్రభుత్వానికి భారీ గండిపడుతుండగా, అప్పటివరకు సీట్లో ఉన్న కొందరు కోట్లకు పడగలెత్తుతున్నారు. ఉన్నంతసేపు ఊపేసుకుందాం.. దొరికినంత వరకు దులిపేసుకుందాం అన్న చందంగా అక్రమ నిర్మాణాలు కొందరి వ్యక్తిగత ఖజానాకు కల్పతరువుగా మారాయి. ఈ దందాలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఇంజ శ్రీనివాస్ పేరు మొత్తం 30 సర్కిళ్లలో మార్మోగిపోతోందంటే అతిశయోక్తి కాదేమో! సీజింగ్ దందాకు కొత్త భాష్యం చెప్పిన ఆయన రూటే సప'రేటు' అన్నట్టుగా సీజ్‌తో మొదలుపెట్టి, వెనువెంటనే సెటిల్మెంట్‌కు వెళ్తున్న అధికారి చేతివాటం చూస్తే ఎవ్వరైనా అవాక్కవ్వాల్సిందే..!!

# పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయంబర్సుమెంట్ రూ,8 వేలకోట్ల నిధులను విడుదల చేయాలి
- ఏబీవీపీ విద్యార్థి నాయకులు ఎమ్మార్వోకు వినతి పత్రం



**కద్దాల్ జులై 03(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్,ఫీజు రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ కద్దాల్ తహసీల్దార్ ముంతాజ్‌కు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కద్దాల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్,ఫీ రీయంబర్సుమెంట్‌ను వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లను, ఫీజు రేయంబర్సుమెంట్ విడుదల చెయ్యడం లేదు.పేద,మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రీయంబర్సుమెంట్ పైన ఆధారపడి చదువుకుంటున్నారు.వారికి సకాలంలో నిధులను విడుదల చెయ్యక పోవడంతో చదువుకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు.కళాశాలలు ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతిస్తున్నాయి.ఫీజులు కట్టలేక విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు.ఫీజు కట్టని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు దానితో వారు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం మేల్కొని వెంటనే బకాయి లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు.లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కద్దాల్ నగర కార్యదర్శి పవన్, నాయకులు రమేష్, సందీప్, హరీష్ గౌడ్, హేమంత్, విష్ణు, ఉన్నారు.

## విద్యార్థులకు ఉద్యోగ ఆధారిత శిక్షణపై లేక్వాష్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం

**ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు**



**హయత్ నగర్, జులై 03 (జనం సాక్షి)**
హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్, తెలంగాణ నైపుణ్య మరియు జ్ఞాన కేంద్రం (టాస్క్ ) 03.07.2025న లేక్వాష్ ఫౌండేషన్ బెంగళూరు తో అవగాహన ఒప్పందం పై సంతకం చేశామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థు లకు ఉద్యోగ ఆధారిత శిక్షణ తరగతులను నిర్వహించడం, పోటీ స్ఫూర్తిని పెంపొందించడం, అన్ని రకాల ప్రవేశ పరీక్షలను ఎదుర్కోవడానికి దిశానిర్దేశం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కోర్సు పూర్తి చేసిన తర్వాత సర్టిఫికెట్లను కూడా అందిస్తుందని. ఈ శిక్షణా తరగతులు కోర్సు పూర్తి చేసిన తర్వాత వారి విద్యా ప్రమాణాలను పెంచుతాయి, జాబ్ డ్రైవ్‌లను నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యం వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాఫ్ట్-స్కిల్స్‌ను పెంపొందించడం, పోటీ పరీక్షలకు అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందని వారు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగా లలో ఉద్యోగాలు పొందడానికి వారిని సిద్ధం చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు
లేక్వాష్ ఫౌండేషన్ కర్ణాటక లోని బెంగళూరు లో ఉన్న ఒక ప్రైవేట్, ప్రభుత్వేతర సంస్థ, ఇది విద్యపై దృష్టి వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్- ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, లేక్వాష్ ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, పి.సుమన్, ఆపరేషనల్ మేనేజర్ యామిని కేశవ్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నర్సింహ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ మధు ధర్మపురి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ హెచ్‌ఓడి డాక్టర్ డి. మక్లా, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. దుర్గా ప్రసాద్, డాక్టర్ విజయ లక్ష్మి, పి విద్యా సాగర్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై రైల్వే మేనేజర్‌కు భాజపా వినతి పత్రం

**రాజేంద్రనగర్, జులై 3(జనం సాక్షి) :**
బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,అండర్ పాస్ కోసం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ద్వారా దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ ఉదయనాథ్ కి భాజపా నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ లేఖలో ప్రజల రవాణా సౌకర్యం భద్రతను దృష్టిలో ఉంచుకొని బుద్వేల్ రైల్వే స్టేషన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ పాస్ నిర్మించాలని నేతాజీ నగర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, వేంకటేశ్వర కాలనీ వంటి పరిసర ప్రాంతాల నుండి అనేక మంది ప్రయాణికులు ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రైల్వే స్టేషన్‌కు అధికంగా వస్తుంటారని, కానీ ప్రస్తుతం బ్రిడ్జ్ లేకపోవడం వల్ల ప్రజలు సుమారు 4 కిలోమీటర్ల మేర అదనంగా నడవాల్సి వస్తుందని ఆర్ అధికారికి వివరించారు.ఈ కార్యక్రమం చేవెళ్ల బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, నెల్లుట్ల జగన్, సోల్కర్ రెడ్డి, సబాదా విజయ్ కుమార్, రాజు, రామారావు,చంద్రశేఖర్, శంకర్ , కిట్టు పాల్గొన్నారు.

## తాండూరు నుండి గానుగాపూర్ వెళ్లే భక్తులకు ఆర్టీసీ టూర్ ప్యాకేజ్

**ఆర్టీసీ డిపోమేనేజర్ సురేష్ కుమార్**



**తాండూరు జులై 3(జనంసాక్షి) :**
తాండూరు నుండి గానుగాపూర్ వెళ్లే భక్తులకు ఆర్టీసీ టూర్ ప్యాకేజ్ అవకాశం కల్పించిందని ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి దర్శనాలకు వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం తేదీ 09.07.2025, బుధవారం తాండూర్ డిపో నుండి శరణు బసవేశ్వర ఆలయం (కల్బుర్గి) మీదుగా గానుగాపూర్ దత్తాత్రేయ మందిరానికి ప్రత్యేక ఎక్స్ప్రెస్ బస్సులు నడుపబడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వీసు తేదీ: 09.07.2025, బుధవారం రోజు సాయంత్రం 05:00 గంటలకు తాండూర్ బస్ స్టేషన్ నుండి బయలుదేరు తుందన్నారు. గురువారం సాయంత్రం 05:00 గంటల వరకు యాత్రపూర్తి అవుతుందని తెలిపారు. ఈ సర్వీసులో ప్రయాణించడానికి ఒక ప్రయాణికుడికి రూ.700/- ఛార్జీ ఉంటుందని వెల్లడించారు. యాత్రికులు మరియు భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా యాత్ర పూర్తి చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. సర్వీసు నెంబర్ : ప్రయాణికులు సుఖవంతమైన ప్రయాణానికి ముందస్తుగా తమ సీట్లను సమీప బస్ స్టేషన్లలో గాని బుక్ చేసుకోవచ్చున్నారు.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు.డిపో మేనేజర్ తాండూర్ 9959226251,స్టేషన్ మేనేజర్, 9441717503,సిస్టం సూపర్వైజర్: 8309348157నంబర్ లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.


## నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

**తాజా మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్**



**కొడంగల్ ,జూలై 03(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి తిరుపతి రెడ్డి గారి సహకారంతో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ అండతో కొడంగల్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డ్ పాత కొడంగల్ తండాలో వార్డు ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మంజూరైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రోస్డింగ్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఉపాధ్యక్షుడు శీను నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షునికి భాజపా నాయకుల సన్మానం



**రాజేంద్రనగర్,జూలై3(జనం సాక్షి) :** భాజపా తెలంగాణ నూతన అధ్యక్షులుగా ఎన్. రామచందర్ రావు ఎన్నిక కావడంతో ఆయనకు అభినందన వెల్లువ కొనసాగుతోంది. గురువారం తార్నాకలోని ఆయన నివాసంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షులు రవికాంత్ రెడ్డి లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**కార్పొరేటర్ ఆధ్వర్యంలో ...**

భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుని గురువారం రాజేంద్ర నగర్ నియోజక వర్గ భాజపా ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్ పరిధి లోని ముఖ్య పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆడికె జనార్ధన్, నర్సిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎన్. శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు మానవాళికి జీవనాధారం

- తెలంగాణ ఉద్యమకారుడు,హరితసేన జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్



**కొడంగల్, జూలై 03(జనం సాక్షి ):**
మొక్కలు మానవ మనుగడకు జీవనాధారం అని తెలంగాణ ఉద్యమకారుడు,హరితసేన జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలోని నవీన ఆదర్శ పాఠశాలలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా హరితసేన వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలన్నారు. నివాసయోగ్యమైన పరిసరాల కల్పన రానున్న తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే చెట్లు నాటాలి అన్నారు. కుటుంబంలో ఏ వేడుక జరిగినా ఆ సందర్భంగా పిల్లలతో ఒక మొక్క నాటించాలన్నారు, ప్రతి విద్యార్థి ఇంటి వద్ద కానీ కళాశాలలో కానీ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని కాపాడాలన్నారు,పచ్చదనం కంటికి ఆహ్లాదాన్నిచ్చి ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తుందన్నారు, అశోక చక్రవర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు, జనాభా పెరిగిందన్న కారణంతో పచ్చని చెట్లను నరికి వాటి స్థానంలో నివాసాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు, చెట్లు మానవాళికి కావలసిన ప్రాణవాయువు అయినా ఆక్సిజన్ ను ఇచ్చి కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకుంటాయి అన్నారు, వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గించాలంటే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజు,హరితసేన మండల అధ్యక్షులు తలారి మల్లేష్,వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉద్యమకారుడు మల్లేష్, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేహారాజ్, సన, ప్రభాకర్, సునీత, నజియా, అరుణ జ్యోతి, సంగీత, అతిక్ అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే సమ్మెకు సహకరించండి

- ఆటోనగర్‌లోని ఇండస్ట్రీలకు సమ్మె నోటీసులు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి

**హయత్ నగర్, జులై 3 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకం గా ఈ నెల 9న జరుగు సమ్మెను జయప్రదం చేయాలని ఆటోనగర్ లోని వివిధ కంపెనీల యాజమాన్యాలకు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి తెచ్చుకున్న కార్మిక హక్కులను, చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడానికి సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని వారు అన్నారు. ఈ లేబర్ కోడ్‌లలో కనీస పని గంటలు 12 కు పెంచారని, యాజమాన్యాలను వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడానికి అవకాశం లేదని, నీకు సరిపడా వేతనం ఇవ్వకపోతే నీ అంత నువ్వు ఎక్కడ ఎక్కువ వేతనం వస్తే అక్కడ జాయిన్ కండి అనే పద్ధతిలో ఈ చట్టా లలో ఉన్నదని వారు అన్నారు. ఈ చట్టా లకు వ్యతిరేకంగా జరిగే పోరాటం లో కార్మిక వర్గం భాగస్వామ్యం కావాలని తమను బానిసలు గా చేసే చట్టాలను రద్దు చేసే వరకు పోరాడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ మోడీ విధానాలు మొత్తం కార్మిక వర్గానికి, ప్రజానీకానికి తీవ్రమైన నష్టం చేసే విధానాలని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. సమ్మె నోటీసులు వరుణ్ మోటార్, శ్రీరామ ఇండస్ట్రీ,



టాటా ఇండస్ట్రీ, టాటా జస్వార్ ఇండస్ట్రీ సేల్స్ పాయింట్, ఎస్ఆర్ఎమ్‌టి, టాటా అశోక్ లీలాండ్, సర్వీస్, శ్రీనివాస ట్రావెల్స్ సర్వీస్, మహేంద్ర మోటార్స్, ఇండస్ట్రీస్ మేనేజర్స్, సిబ్బందిని కలిసి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఆరోగ్య అభివృద్ధి కి ఓపెన్ జిమ్ ఏర్పాటు

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, జులై 03 (జనంసాక్షి):** మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో 8.00 లక్షల నిధుల వ్యయంతో రెండోవ ఓపెన్ జిమ్ ను పరిసర కాలనీల సంక్షేమ నాయకులు, వాకర్స్ సభ్యులతో కలిసి జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇక్కడ రెండవ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడానికి హైడ్రా నుండి క్లియరెన్స్‌కు సమయం పట్టడం వలన ఆలస్యం అయ్యిందని వారు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఫిట్నెస్ పట్ల అవగాహన పెంచే లక్ష్యంగా డివిజన్‌లో ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే అసలైన సంపదని, సమాజ ఆరోగ్య అభివృద్ధికి ఓపెన్ జిమ్‌లను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాననివారు అన్నారు. ఆరోగ్య పరి రక్షణ కోసం పరిసర కాలనీ వాసులు, వాకర్స్, యోగ సభ్యులు,



వాలీబాల్ టీం, క్రికెట్ టీం సభ్యులు జిమ్ పరికరాలను ఉపయోగించుకోవాలని వారు కోరారు. భవిష్యత్ తరాల కోసం మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలో ఎప్పటికప్పుడు ప్రత్యక్షం గా మానిటరింగ్ చేస్తూ పరిసర కాలనీ వాసులకు, వాకర్స్ కు, యోగ సభ్యులకు, వాలీబాల్ టీం, క్రికెట్ టీం సభ్యులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాట్లకు కృషి చేస్తున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు భరత్ భూషణ్, వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు భూపాల్ రెడ్డి, కొప్పుల ఉపేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వేమన్ రెడ్డి, చంద్రశేఖర్, బిజెపి నాయకులు హరీష్ రెడ్డి, కవితా రెడ్డి పాల్గొన్నారు.

### పవనగిరి కాలనీ లో నూతన

# సి.సి రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్

**హయత్ నగర్, జులై 03 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్‌లోని పవనగిరి కాలనీ ఫేస్-2లో మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సి ంహ్మా రెడ్డి జిహెచ్‌ఎంసి నిధులతో సుమారు రూ 36.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పరిశీ లించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనం గా నిర్మించుకుంటున్న సి.సి రోడ్లకు ఇరువైపులా కాలనీలో ప్రతి ఇంటి వాళ్ళు సహకరిస్తూ తాము రోడ్ల పైకి నిర్మిం చినచెట్ల నిర్మాణ గోడలను, ర్యాంపులను, మెట్లను తొలగి ంచుకోవాలని వారు తెలియజేశారు. రోడ్డు లెవెల్స్ ను విస్తీర్ణనికి అనుగుణంగా ఉండే విధంగా సహకరిస్తే మీకే అద్భుతమైన రోడ్డు మీ ఇంటి ముందు నిర్మాణం అవుతుం దని వారు అన్నారు. సరైన భద్రతా ప్రమాణాలను పాటి స్తూ రోడ్డు నిర్మించాలని, కాలనీవాసులకు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారునికి వారు తెలిపారు. మా కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యలను ప్రత్యేకంగా కార్పొరేటర్ పరిష్కరిం చినందు కు పనుల పర్యవేక్షణకు విచ్చేసినందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కృష్ణమూర్తి గౌడ్, చపల నరసింహ, వేణుగోపాల్ రెడ్డి, జ.మహేష్, జ.వెంకటరెడ్డి, నాగేశ్వర రావు, సందీప్ రెడ్డి, షేక్ వల్లి, సుధాకర్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



### సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కలను అందజేసిన కేఎం గౌరీష్



**కుత్బుల్లాపూర్ జులై 3 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బోనాల ప్రమీలకు మంజూరైన ఎల్ఓసి చెక్కులను ఆమె కుటుంబ సభ్యులకు గురువారం మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా గౌరీష్ మాట్లాడుతూ బాధితురాలు ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే కేపీ వివేకానందకు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి చెక్కును మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల కంటి బాలయ్య, సదానంద చారి, రాజు, బాధితురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రియురాలితో గొడవపడి న్యాయవాది ఆత్మహత్య



**ఉప్పల్ జూలై 03 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ టీచ ర్స్ కాలనీకి చెందిన కల్లూరి సాయినాథ్ (30) ఉప్పల్ సూర్యానగర్ కాలనీలో ఉంటూరంగా రెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నాడు. అతను ఓయువతిని ప్రేమిస్తున్నాడు. అయితే సదరు యువ తిని కాదని మరొకరిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమవడంతో అతడి ప్రియురాలు సాయినాథ్ ఇంటికి వచ్చి గొడవ పడింది. దీంతో మనస్తా పానికి గురెన సాయినాథ్ స్నేహితుల ఇంటికి వెళ్లి ఒంటరిగా ఉన్నప్పు డు గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయం పైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి



**కేశంపేట్ జూలై 3 (జనంసాక్షి) :** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలో 14 మంది లబ్ధిదారులను గుర్తించగా 10 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తి శేఖర్, నాయకులు గుత్తి చంద్రయ్య, కల్వకోలు నిరంజన్, చిట్టి రెడ్డి రాంరెడ్డి , ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, పుట్నాల మహాలింగం , లాలమోని పాండు, కానుగుల చెన్నయ్య , పోగుల నర్సింలు , బత్తిన చెన్నయ్య పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

- సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 3 (జనంసాక్షి):** అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత బ్యాగులు దినోత్సవం పురస్కరించుకొని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎస్ పీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి జూట్ బ్యాగులను అందజేశారు. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ద్వారా పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం వలన కాలుష్యం ఏర్పడి మానవ మనుగడకు పెనుముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా జూట్ బ్యాగులను ఉపయోగించడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసులలో పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

**హయత్ నగర్, జులై 03 (జనంసాక్షి):** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ వాహనాలు 09- (మోటర్ సైకిళ్లు 09) చట్ట ప్రకారం, నిబంధనల మేరకు తేదీ 05-07-2025 శనివారం, ఉదయం 11 గంటలకు వేలం వేయబడును. సమాచారం కోసం 8712658743కి ఫోన్ ద్వారా, లేదా నేరుగా గానీ సంప్రదించగలరని హయత్ నగర్ ఎక్సైజ్ సి.ఐ. ధనవంత్ రెడ్డి తెలిపారు.

## కాటేదాన్ రబ్బర్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం



**రాజేంద్రనగర్,జూలై3(జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్‌లో గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. కాటేదా న్ పారిశ్రామిక వాడలోని శివం రబ్బరు పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన అధికారులు సిబ్బంది నాలు గుఫైర్ ఇంజన్‌లతో మంటలను అర్పించారు. పరిశ్రమలో చెప్పుల తయారీలో ఉపయోగించే రబ్బర్ పెద్ద మొత్తంలో ఉండడంతో ఉవ్వెత్తున మంటలతో దట్ట మైన పొగలు అలముకున్నాయి. తెల్లవా రుజామున ప్రమాదం జరగడంతో అందులోని కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సుమారుగా 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని యజమాని అంచనా వేశారు.

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ



**బోడుప్పల్ జూలై3(జనంసాక్షి):** ముఖ్య సలహాదారులుగా ఎస్. సూర్య నారాయణ రెడ్డి,అధ్యక్షులుగా చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్,ఉపాధ్యక్షులుగా సైరెడ్డి సాగర్ రెడ్డి,చింత రమేష్,కోశాధికారిగా మరాటి మల్లేష్, కో ఆర్డినేటర్‌గా ఆర్ నాగిరెడ్డి,సంయుక్త కార్యదర్శులుగా చిన్నం మధు,ఎన్.అంజన్ కుమార్,డి.దయాకర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా చిన్నంగణేష్,భూష గణేష్,బి.బాస్కరా చారి,ఎస్.కరుణాకర్ రెడ్డి,మరాటి మత్స్యగిరి, జె.భగీరద్ రెడ్డి,ఆర్.తిరుపతి రెడ్డి,జె.నరేందర్ యాదవ్‌లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుం దని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు కల్యూరి ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్టు వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం క్లబ్ పనిచేయాలని సూచించారు.సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ నవరాత్రుల వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జులై 3 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్‌లో వారాహి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో శ్రీ హర్షిత్ మహారాజ్ గురుజి పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో వారాహి నవరాత్రులు పూజలు నిర్వహించు కోవడం అమ్మవారి విశిష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు, అమ్మవారి దీక్షబూన ప్రతి స్వాములకు వారాహి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షిడీల్స్ కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి బాలకిషన్, కాలనీ నాయకులు ప్రభాకర్ రావు, యశస్వి, శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, గౌర రామారం డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీంఖాన్, మూసాఖాన్, తెలంగాణ సాయి, సుంకరి సాయి చందు, చిన్నచౌదరి, కరుణాకర్‌రాజు, రాములు గౌడ్, ప్రసాద్, మహేష్, శివా నాయక్, జునైద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

### నాచారం డివిజన్‌లో 75 లక్షలతో

# సి.సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాచారం(జనంసాక్షి) :** నాచారం డివిజన్లో 75 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. సావర్కర్ నగర్ రోడ్ నెంబర్ మూడులో, ఎరుకల బస్తీలో, శ్రీరామ్ నగర్‌లో, వివిఎస్ టి కాలనీలలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కొద్ది రోజుల్లో నాచారం డివిజన్ ను నెంబర్ వన్ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు.

తొందరలోనే పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తామని అలాగే రాబోయే రోజుల్లో చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో డి. ఈ బాలకృష్ణ, ఏ.ఈ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్, బారాసా నాయ కులు, కార్యకర్తలు, సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు, ఎరుకల బస్తి వాసులు, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు, వివిఎస్టి నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు దరువు అంజన్న ను సన్మానించిన ప్రజా సంఘాలు

**కుత్బుల్లాపూర్ జూలై 3 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్నను రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. గురువారం గాజులరామారం విశ్వకర్మ విజ్ఞాన సమితి నా యకులు, జగద్గిరిగుట్ట సిపిఐ నాయకులు, హెల్పింగ్ ఆర్ట్స్ సొసైటీ ,పలు జర్నలిస్టు సంఘాల నాయకులు వివిధ వేదికలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను, ప్రజాకళా కారులను గుర్తించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఓయూ జాక్ చైర్మన్‌గా , రచయితగా, గాయకునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా దరువు అంజన్న చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం ప్రజా గాయకుడు దరువు అంజన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను సక్ర మంగా నిర్వహిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కళాకారు లను గుర్తించి వారికి ఉన్నత స్థానం కల్పించడం అభినందనీయ మన్నారు. పేద కళాకారుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవ కులు ,వైద్యులు డాక్టర్ సత్యనారాయణ, హెల్పింగ్ ఆర్ట్స్



సొసైటీ వ్యవస్థాపకులు విజయ్, సాజిద్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సాయి పంతుల, నవీన్ ఆచార్యులు, శివాజీ, సెల్వరాజ్ శ్యామ్, జర్నలిస్టు నాయకులు డప్పు రామస్వామి, తుండా వెంకట్, బాలరాజు, మల్లేష్, రమేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు దుర్గన్న, విశ్వకర్మ సేవా సంఘం నాయకులు బ్రహ్మానంద చారి, కృష్ణ చారి, కళాకారుడు తాండూర్ కేశవులు పాల్గొన్నారు.


## బిఎల్‌ఓ లు ఓటర్ నమోదు ను సక్రమంగా నిర్వహించాలి




**మర్పల్లి జూలై 03(జనంసాక్షి):** ఓటరు నమోదు కార్యక్రమాన్ని బిఎల్వోలు, సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం బూత్ స్థాయి ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఎల్వోలు, సూపర్వైజర్లు సమన్వయంతో పని చేస్తూ గ్రామాలలో ఓటర్ల నమోదు సవరణలు వంటి విషయాలను ఓటర్లకు అవగాహన కల్పించాలని మర్పల్లి తహసిల్దార్ పురుషోత్తం సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తం, డిప్యూటీ తహ సిల్దార్ పరశురాములు రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పాదాచారులకు అల్పాహార వితరణ

**తాండూరు జులై 3(జనంసాక్షి):** అఖిల భారత అయ్యప్ప స్వామి దీక్ష ప్రచార సమితి, అయ్యప్ప స్వామి దేవాలయం తాండూరు సభ్యుల ఆధ్వర్యంలో పాదాచారులకు అల్పా హార వితరణ చేపట్టారు. గురువారం ఆయ్యప్పస్వామి ఉత్తర నక్షత్రం సందర్భంగా అయ్యప్ప భక్తులు పట్టణంలోని శాంతి మహల్ చౌరస్తాలో అల్పాహారం అంద జేశారు. ఈ అల్పాహార వితరణ దాతలుగా హనుమయ్య గౌడ్ గురుస్వామి పందల రాజా ఆశ్రమం నిలిచారు. ఆయన కుటుంబ సభ్యులకు ,బంధుమిత్రులకు, తల్లిదండ్రు లకు, శ్రేయోభి లాషులకు, అందరికీ, మణికంఠ స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు. అదే విధంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మనస్పూర్తిగా ఆమని కంట స్వామి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయ్యప్ప స్వామి భక్తులు, ఉన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంకు యాచారం శాఖలో

- 2 లక్షల బీమా అందజేత



**యాచారం, జులై 3 (జనంసాక్షి):** యాచారం గ్రామానికి చెందిన రెడ్డమోని వెంకటేష్ అనే వ్యక్తి యాచారంలో పాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించేవాడు. అతను ఇటీవల గుండె పోటుతో మరణించాడు. ఆయన తెలంగాణ గ్రామీణ బ్యాంకు యాచారం శాఖలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద 436/- ఇన్సూరెన్స్ కట్టుకున్నాడు. అట్టి ఇన్సూరెన్స్ డబ్బులు నామిని అయినా ఆయన యొక్క భార్య పద్మ కి మేనేజర్ కళ్యాణ్ అందచేశారు. ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలని అన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**కేశంపేట్, జులై 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లింగంధన గ్రామంలో గ్రామస్తులు పోచమ్మ గుడి నిర్మాణాన్ని చేపడుతున్నారు. గుడి నిర్మాణం కోసం గ్రామ కాంగ్రెస్ నాయకులు బండేల రాజేందర్ రెడ్డి ఒక లక్ష 116 రూపాయల భారీ విరాళాన్ని నిర్మాణ కమి టీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత రాజేందర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ చిన్నరామస్వామి, ఎన్.కృష్ణయ్య, ఎన్.జంగయ్య, ఎన్.కృష్ణ, ఎన్.నరేందర్, జి.రాములు, ఎన్.ఇస్తారి,ఎన్. వినయ్ పాల్గొన్నారు.



## రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ జులై 3 (జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంబాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఏడవ బ్లాక్ లో నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం వివేకానంద మాట్లాడుతూ రాజీవ్ గృహకల్పలోని లబ్ధిదారులు సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పని చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా ముందుంటారని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో ఎల్లవేళలా అందు బాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ముఖ్య సలహాదారులు మద్దెల సత్యనారాయణ, సలహాదారులు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి సత్యవతి, కోశాధికారి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సంయుక్త కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు సజ్జు, కార్యనిర్వాహక కార్యదర్శి సైదులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం తపన



పరిగి జులై 3 (జనంసాక్షి) : గత పదిహేను రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వికారాబాద్ జిల్లా పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. పరిగి ఎంపిడిఓ కార్యాలయం ముందు కాళీ బిందెలతో మహిళలు,గ్రామ యువకులు నిరసన తెలిపారు. తమ గ్రామంలో నీటి సమస్య వెంటనే తీర్చాలంటూ నినాదాలు చేశారు. గ్రామం వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా ఉన్నప్పటికీ పైప్ లైన్లు సరి గ్గా లేక వాటిని మరమ్మతులు చేయకపోవడం తో గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీకి పలుమార్లు సమస్య గురించి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామ పొలిమేరలో ఉన్న బోర్ల వద్ద నుండి నీళ్ళు తెచ్చుకుంటున్నామని....త్రాగు నీటి కోసం తీవ్ర కటకట ఏర్పడిందని తెలిపారు. వెంటనే తమ సమస్య తీర్చాలని...అందుకే కాళీ బిందెలతో వచ్చి తమ గోడు అధికారులకు తెలియజేయాలని ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపామన్నారు.ఉదయం పదిన్నర దాటినా ఎంపిడిఓ కార్యాలయానికి రాకపోవడంతో చేసేదేమీ లేక కంప్యూటర్ ఆపరేటర్ కు తమ ఫిర్యాదు ఇచ్చి ఉస్సూరుమంటూ వెళ్ళిపోయారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్



తలకొండపల్లి జులై 03(జనంసాక్షి): తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో దాసరి మురారి గురువారం ఉదయం అకస్మాత్తుగా మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్ మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దహన సంస్కారాల నిమిత్తం తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు.అదేవిధంగా మార్కండేయ పరస్పర పొదుపు సంఘం నుండి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మార్కండేయ పొదుపు సంఘం సభ్యులు ఉన్నారు.

# లక్ష్మాపూర్ శివాలయములో సీసీ కెమెరాల ఏర్పాటు

- సామాజిక భద్రత అవగాహన సదస్సు స్ఫూర్తితో నే అంటున్న గ్రామస్తులు!
- అన్ని గ్రామాలకు ఆదర్శం
- సీఐ శ్రీనాథ్

శామీర్ పేట్ (జనంసాక్షి): లక్ష్మాపూర్ గ్రామములో శివాలయం వద్ద బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఇదే గ్రామములో గతవారం శాంతి భద్రతలపై అవగాహన సదస్సు జరిగింది. స్ఫూర్తిగా తీసుకున్న శివాలయం కమిటీ ఛైర్మన్ మర్యాల వీరేశం ఆధ్వర్యం ములో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ.. గ్రామములో పర్యవేక్షణలోపం వలన పాడై పోయిన 30 సీసీ కెమెరాలను తమ స్వంత నిధులతో బాగుచేయుంచు కోవటా నికి గ్రామస్తులు ముందుకురావటం అభినంద నీయమని, ఇదే స్ఫూర్తిని అన్ని గ్రామాల ప్రజలు ఆచరిస్తే మనం అను కున్న సామాజిక భద్రత సంకల్పం నెరవేరుతుందని,భవిష్యత్తులో జరిగే అన్ని కార్యక్రమాలను ఇదేవిధముగా గ్రామ పెద్దలు ముందు వుండి నడిపియ్యాలని అన్నారు. అలాగే త్వరితగతిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని, త్వరలో జరుపుకునే బోనాల పండుగని సంతోషంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో మేడ్చల్ మార్కెట్ కమిటీ



ఛైర్మెన్ బొమ్మనపల్లి నర్సింలు యాదవ్,శివాలయం ఛైర్మెన్ వీరేశం, ఎన్నె సోమిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నాగరాజు, సీనియర్ నాయకులు బండి జగన్నాథం, సింగం క్రిష్ణ, నాయకులు క్యాతం మధు క్రిష్ణ, గోపి, నర్సింగ్ రావు , రాజు, సాయి శ్రీనివాస్ చారీ, షావుకారి, లక్ష్మణ్, పాండు, భాస్కర్, కావడి రవి,పూజారి నాగరాజు,ఇతర నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీనబంధుకాలనీలో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు

- 8 మందిని కరిచిన కుక్కలు.. శునకాలను బంధించిన సిబ్బంది

కూకట్ పల్లి, జులై 03(జనంసాక్షి): కూకట్ పల్లిలోని దీనబంధుకాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీలోని గల్లీల్లో ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను నోట కరచి గాయపరుస్తున్నాయి. గురువారం ఓ కుక్క మతిస్థిమితం కోల్పోయినట్టు ప్రవర్తించి వరుసగా ఎనిమిది మందిని కరవడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు కొందరిని కుక్కలు రక్తం వచ్చేలా కరవడంతో బస్తీవాసులు భయంతో బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటుకు గురైన పలువురిని ఆయన పరామర్శించారు. విషయాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ దీపాన్కర్ ను ఆయన ఫోన్‌లో సంప్రదించి సమస్య తీవ్రతను డాక్టర్ కు వివరించారు. సిబ్బందిని పిలిపించి ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలను బంధించారు. కుక్క కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని డాక్టర్ దీపాన్కర్ సూచించారు. అనవసరమైన భయాందోళనలను విడిచిపెట్టి సరైన చికిత్స తీసుకోవడం వల్ల ప్రమాదం ఉండదని చెప్పారు. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడంతోపాటు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.మహేందర్ నాయక్ కోరారు.





## రాష్ట్రంలో బిజెపి జెండా ఎగడం ఖాయం

- కౌకుట్ల చంద్రారెడ్డి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును సన్మానించిన చంద్రారెడ్డి



కాప్రా , నాగారం జులై 3 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర బిజెపి జెండా ఎగరడం ఖాయమని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు నియమితులైన సందర్భంగా ఆయన నివాసంలో నాగారం బిజెపి నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి శాలువాతో సన్మానించి పూల గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి ప్రెసిడెంట్ నాగారం మున్సిపల్ నాగరాజు మేడ్చల్ జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సురేష్, శ్యాంసుం దర్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ రవీందర్ రెడ్డి అకాల సురేష్ ముద్రగణం శ్రీనివా స్ యాదవ్ కొడిమాల కొండల్ రెడ్డి, నరేష్, వెంకటేశ్వరరావు, వేణు, నాగారం మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్నాథ స్వామి రథయాత్రలో మాజీ వైస్ ఛైర్మన్ పూజలు



రాజేంద్రనగర్, జులై3 (జనంసాక్షి): మణికొండ మున్సిపాలిటీలో భక్తి కుటీర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జగన్నాథ రథయాత్రలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రథ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, సీనియర్ నాయకులు ముత్యాలు, ప్రభావతి, శ్రీనివాస్, శ్రీపతి, భక్తి కుటీర్ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ తప్పనిసరిగా వాడాలి మండల అభివృద్ధి అధికారి సంధ్యలి



మొయినాబాద్ జులై 3 (జనంసాక్షి): మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులందరూ ప్రతిరోజు బయోమెట్రిక్ అటెండెన్సు వాడాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య అన్నారు. ప్రభుత్వం ద్వారా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బయోమెట్రిక్ అటెండెన్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మండల అభివృద్ధి అధికారి బయోమెట్రిక్ వాడు కోని ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తు న్న అధికారులు, సిబ్బంది మొత్తం 15 మంది ఉన్నార ని అందరూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సూపరింటెండెంట్‌రహమాన్, అధికారులుకులశేఖర్, పాల్గొన్నారు.

## 20 మంది విద్యార్థులకు ఉచిత పలకలు పంపిణి

- సర్కారు బడులకు దాతల సహకార అభినందనీయం
- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్

బొంరాస్ పేట,దుద్యాల,జులై 3(జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు వివిధ సంస్థల నుండి దాతలు ముందుకు వచ్చి బోధనాభ్యసన సామాగ్రిని ఉచితంగా అందజేయడం అభినందనీయమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు.గురువారం దుద్యాల మండలం నాజ్ ఖాన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్,బలభీమా న్యూస్ ఛానల్,మా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పలకలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,నందిని,మాజీ సర్పంచ్ సాయిలు,గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి,శకనప్ప,పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వందేమాతరం ఫౌండేషన్,మాస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.